
# మల్కాజిగిరిలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అంతాయిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



మేడిపల్లి కమలానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు



ఓటు హక్కును వినియోగించుకున్నపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ దంపతులు



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పల్లవి మోడల్ స్కూల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు



కాప్రా డివిజన్ ఆదిత్య నగర్ లోని విజయ హై స్కూల్ బూత్ నంబర్ 43 లో తన ఓటు హక్కును వినియోగించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఓటు హక్కు వినియోగించుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఇతర బీఆర్ ఎస్ పార్టీ నాయకులు



కాప్రా డివిజన్ లక్ష్మినగర్‌లోని వసుంధర డిగ్రీ కాలేజీలో తన ఓటు హక్కును వినియోగించుకున్న ప్రణయమిత్ర క్లినిక్ డాక్టర్ హేమ శ్రీనివాస్ చౌహాన్



పీర్జాదిగూడలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీల్‌చైర్‌లో వెళ్తున్న వృద్ధురాలు

# పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలి

- ప్రలోభాలకు లోను కాకుండా నచ్చిన వ్యక్తికి ఓటేయ్యాలి
- బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు
- కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న రఘునందన్
- సిద్దిపేట అంబిటస్ స్కూల్ లో ఓటింగ్ సరళి పరిశీలన



**సిద్దిపేట, దుబ్బాక, మే 13**
పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ స్వగ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి రఘునందన్ రావు ఓటు హక్కు వినియోగించుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యం లో ఓటు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో నివసించే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసుకునే అవకాశం ఉందన్నారు.



**అంబిటస్ లో ఓటింగ్ సరళి పరిశీలన...**
పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం సిద్దిపేట అంబిటస్ స్కూల్ లో ఓటింగ్ సరళిని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు పరిశీలించారు. ఓటు వేసేందుకు పట్టణ యువత, విద్యావంతులు, యువత, ప్రజలు తరలిరావాలని కోరారు. ప్రజాస్వామ్యానికి ఓటే పునాదని, హాలిడే ఉందని ఎంజాయ్ చేయకుండా ఓటింగ్ లో అందరూ పాల్గొనాలన్నారు. ఆయనతో పాటు బిజెపి నాయకులు జాలిగామ ఉపేందర్ రావు,నీలం దీనేష్,బాసంగారి వెంకట్,నవీన్ రెడ్డి పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ఓటమిని సీఎం అంగీకరించారు



- రేవంత్ రెడ్డిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశాం
- ఈసీ నిబంధనలు ఉల్లంఘించిన సీఎం పై కేసు నమోదు చేయాలి
- రాష్ట్రంలో లో బీజేపీ కి డబుల్ డిజిట్ పక్కా
- బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు
- సంగారెడ్డి లో మీడియా సమావేశం

**సంగారెడ్డి, మే 13**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిని సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో ఓటేసేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నాయని తెలిసి, రాజకీయాలు మాట్లాడవద్దని తెలిసిన ప్రజలను రెచ్చగొట్టేందుకు బీజేపీ, ప్రధాని మోదీని కించపరచడం దురదృష్టకరమన్నారు. సీఎం తీరుపై ఈసీ కి తాను మెయిల్ ద్వారా, తన పార్టీ భౌతికంగా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశామన్నారు. పోలింగ్ ముగిసే వగకు సీఎం ను గృహానిర్బంధం చేయాలని ఆదేశాలు ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అందరికంటే ఎక్కవ స్థానాల్లో , డబుల్ డిజిట్ తో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఓటింగ్ సరళిని చూసి సీఎం కు తన భవిష్యత్ అర్థమైందని, ఓటర్లని ప్రలోభ పెట్టేందుకు రైతుబంధు, రుణమాఫీ అంటూ మాట్లాడుతున్నారని, ఇలాంటి మాటలు ఎన్నికల సంఘం, చట్ట రీత్య నేరమన్నారు. సీఎం పై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేయాలన్నారు. మరో రెండు, మూడు రోజులు సీఎం ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఈసీ నిషేధం విధించాలని డిమాండ్ చేశారు.

# మెదక్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



- నీలం మధు గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు
- సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ
- సిద్దిపేట నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాల పరిశీలన

**సిద్దిపేట, మే 13**
మెదక్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి బూత్ లో కాంగ్రెస్ ఇంఛార్జ్ లు, బూత్ ఏజెంట్స్ కాంగ్రెస్ అభ్యర్థి మధు గెలుపు కు కృషి చేయాలన్నారు.

**పోలింగ్ కేంద్రాల పరిశీలన...**
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటింగ్ సరళిని పరిశీలించారు. నంగునూరు మండలంలోని బద్దిపడగ, రాంపూర్, నారాయణరావుపేట మండల కేంద్రం తో పాటు గుర్రాలగొంది, జక్కాపూర్, గోపాలపురం, సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు, రాఘవపూర్ గ్రామాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.





# పోలింగ్ ప్రశాంతం

- పోలీస అధికారులు, సిబ్బందికి అభినందన
- పోలింగ్ కు సహకరించిన ప్రజలు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా. అనురాధ

**సిద్దిపేట, మే 13**
సిద్దిపేట జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని సీపీ డా. అనురాధ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. సహకరించిన ప్రజలు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**హుస్నాబాద్ మే13: :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ రాష్ట్ర రవాణా శాఖమంత్రి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో ఆర్టీసీ బస్సులో వచ్చి హుస్నాబాద్ లోని బాలుర జూనియర్ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూఎన్నికల కమిషన్ చెప్పినట్టుగా భారత పౌరునిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి నా ఓటు హక్కు వినియోగించుకునన్నాను.బాధ్యత గల పౌరులుగా ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.





ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే మతతత్వానికో,ప్రాంతీయ తత్వానీకో ఇతరత్రా ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛ గా మీ ఓటు హక్కు వినియోగించుకోవాలని మంత్రి కోరారు.పూర్తిగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ప్రజాస్వామ్యం నిలవాలంటే అఖండ భారతదేశం లో ఓటు అనే ఆయుధం ద్వారా అనేక అంశాలు మారుతుంటాయని తెలుపుతూ,ప్రతి పౌరుడు విధిగా ఎన్ని పనులు ఉన్న ,ఎన్ని బాధ్యతలు ఉన్న,విధిగా తమ ఇటు హక్కును వినియోగించుకోవడము మన అందరి బాధ్యత అని అన్నారు.

